తపస్య సంవత్సరము 15.12.2015

# ఆల్‌రౌండర్ మరియు ఎవరెడీ వారము - 3

**1. స్వమానము –** నేను బ్రహ్మాబాబా సమానంగా సదా ఎవరెడీను.

– ఏ విధంగా బ్రహ్మాబాబా సదా ఎవరెడీగా ఉండేవారో అనగా సర్వ శక్తులతో సంపన్నంగా ఉండేవారో, అలా ఫాలో ఫాదర్. ఇలా ఎవరెడీగా ఉండేవారికి సర్వశక్తులూ ప్రతి సమయము వారి ఆర్డర్‌ను పాటించే సిపాయి లేదా సహచరులుగా ఉంటాయి. ఎవరెడీ అంటేనే సర్వశస్త్రధారులు అని అర్థము. ఏదైనా శక్తి యొక్క లోటు లేక బలహీనత ఉంటే దానినే ద్వారంగా చేసుకుని మాయ అంతిమ సమయంలో యుద్ధం చేస్తుంది.

**2. యోగాభ్యాసం –**

**శివభగవానువాచ –**

1. దృష్టిని ఒక్క సెకండులో ఆత్మికంగా మరియు దివ్యంగా చేసుకోండి అని ఆర్డర్ వస్తే ఆ దృష్టిలో దేహ అభిమానం అంశమాత్రం కూడా లేకుండా చేసుకోవడానికి రెండు సకెండ్లు కూడా కాదు, ఒక్క సెకండులో జరిగిపోవాలి, అప్పుడే ఎవరెడీ అని అనబడతారు.
2. ప్రతి కర్మేంద్రియాన్ని ఎప్పుడు, ఎక్కడ కావాలంటే అలా ఉపయోగించండి కానీ అవసరం లేనప్పుడు వాటిని కంట్రోల్‌లో పెట్టండి. మీ బుద్ధిని ఎప్పుడు, ఎక్కడ, ఏ స్థితిలో కావాలంటే ఆ స్థితిలో స్థితి చెయ్యండి, అప్పుడే ఎవరెడీ అని అనబడుతారు.
3. స్మృతి అనే స్విచ్‌ను ఆన్ చేసిన వెంటనే ప్రశాంతతతో పాటు అతి శాంతిమయ మరియు అతి రమణీకమైన స్థితి అనుభవం అవ్వాలి. ఇటువంటి ఆత్మిక లిఫ్టును గిఫ్టుగా ప్రాప్తి చేసుకోవడం అంటే బాబా సమానంగా ఎవరెడీగా అవ్వడము.

**3. ధారణ - సదా ఎవరెడీ**

– 'స్వయాన్ని సదా ఎంతగా ఎవరెడీగా పెట్టుకోవాలంటే అంతిమ సమయం రావచ్చు కనుక నిరీక్షణను సమాప్తం చేసి ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలి. కేవలం సేవలో ఎవరెడీగా ఉండటం కాదు, పురుషార్థంలో కూడా ఎవరెడీగా ఉండాలి. ఇందుకోసం సంకల్పాలను ఒక్క సెకండులో ఆపవలసి ఉంటుంది. ఎలా అయితే మిలటరీవారికి ఎప్పుడూ వారి బెడ్డింగ్ రెడీగా ఉంటుందో, అలా మీ సంకల్పాలనే బెడ్డింగు కూడా ఎప్పుడూ రెడీగా ఉండాలి' **– బాప్‌దాదా**

**4. చింతన -**

– నేను స్వయాన్ని ఎవరెడీగా భావిస్తున్నానా?
– ఎవరెడీ ఆత్మ లక్షణాలు ఏమిటి?
– ఎవరెడీ అవ్వడానికి నేను ఏమి చెయ్యవలసి ఉంటుంది?
– నేను ఏ సమయానికల్లా స్వయాన్ని ఎవరెడీగా చేసుకోగలను?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ముక్తి-జీవన్ముక్తి ద్వారాలను తెరిచే బాధ్యత బాబాతో పాటు ఎవరెడీ గ్రూపువారిపై కూడా ఉంది అని ప్రియమైన బాబా అన్నారు. ఈ వినాశనము సర్వాత్మల సర్వ కామనలను పూర్తి చేసేందుకు నిమిత్తమెన సాధనము. ఈ సాధనము మీ సాధన ద్వారానే పూర్తవుతుంది. కావున ఇప్పుడు, దుఃఖంతో, అశాంతితో ఉన్న ఆత్మలు వరదాత అయిన తండ్రి మరియు పిల్లల ద్వారా వరదానాలను ప్రాప్తి చేసుకుని సుఖంగా మరియు ప్రశాంతంగా ఇంటికి వెళ్ళాలన్న సంకల్పాన్ని ఇమర్జ్ చేసుకోండి. ఈ సంకల్పంలో వినాశ జ్వాల భగ్గుమంటుంది మరియు సర్వుల కళ్యాణము జరుగుతుంది. కావున ఇప్పుడు ఎవరెడీగా అయ్యి సర్వుల కళ్యాణమును చెయ్యండి.